స్థానికేతరులకు ఇండ్లు ఎట్లిస్తరు ?

- మూసీ నిర్వాసితులకు పిల్లిగుడిసెల వద్ద డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు
- అడ్డుకున్న స్థానికులు

సైదాబాద్, సెప్టెంబర్ 28 : మలక్‌పేట నియోజకవర్గం ఛావునీ డివిజన్‌లో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ.29.41 కోట్ల వ్యయంతో నిర్మించిన 288 డబుల్ బెడ్రూం ఇండ్లలో 2021 ఆగస్ట్ 28వ తేదీన మాజీ మంత్రి కేటీఆర్ 141 లబ్ధిదారులకు ఇండ్ల తాళం చెవులను అంద జేశారు. మిగిలిన 141 ఇండ్ల కేటాయింపు రెండు రోజు లుగా కొనసాగుతుండగా, మరో 6 ఇండ్లపై న్యాయస్థా నంలో వివాదం కొనసాగుతుంది. మూసీ నిర్వాసితులకు ఏ డబుల్ బెడ్రూం ఇండ్లను, మిగతా ఇండ్లను స్థానికేతరు లకు కేటాయిస్తుండటంతో ఇండ్ల కోసం దరఖాస్తు చేసు కొన్న వారందరూ తీవ్ర నిరాశకు గురవుతున్నారు. స్థాని కంగా నిర్మించిన ఇండ్ల కోసం ఆశలు పెట్టుకొన్న ప్రజలం దరూ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. శనివారం సాయంత్రం 40మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించి ఇంటి తాళాలు, పట్టా సర్టిఫికెట్స్ రెవెన్యూ అధి కారులు అందజేశారు.

స్థానికేతరులకు ఇండ్లను కేటాయించవద్దంటూ చంచల్‌గూడ డబుల్ బెడ్రూం ఇండ్ల వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

హెల్ప్ డెస్క్ ఏర్పాటు...

చాదర్‌ఘాట్, శంకర్‌నగర్, మూసానగర్ నుంచి వచ్చే మూసీ రివర్ డెవలప్‌మెంట్‌లో నిరాశ్రయులైన మూసీ నిర్వాసితులకు పిల్లిగుడిసెల వద్ద డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించటంతోపాటు, వారికి సౌకర్యాలను కల్పించటా నికి జీహెచ్ఎంసీ అధికారులు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ, జీహెచ్ఎంసీ యూసీడీ అధికారి యుగంధర్ రెడ్డి, హౌసింగ్ అధికారుల తోపాటు సైదాబాద్ రెవెన్యూ అధికారులతో హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. డబుల్ బెడ్రూంలోకి కొత్త వ్యక్తులు రాకుండా మాదన్నపేట పోలీసులతోపాటు ప్రత్యేక పోలీసు బలగాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

నిర్వాసితులను అడ్డుకున్న స్థానికులు...

స్థానికేతరులు రావొద్దంటూ స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్‌లో నిరాశ్రయులైన మూసీ నిర్వాసితులకు స్థానికంగా ఇండ్లను కేటాయించవ ద్దంటూ శుక్రవారం రాత్రి స్థానికులు ఆందోళన చేపట్టారు. మూసీ నిర్వాసితులకు రెవెన్యూ అధికారులు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తూ పత్రాలను ఇచ్చారు. వాటిని తీసుకొని వచ్చిన నిర్వాసితులను స్థానికులు అడ్డుకోవ టంతో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవటంతో మాదన్నపేట పోలీసులు రంగ ప్రవేశం చేశారు. చంచల్‌గూ డలో స్థానికంగా నివసించే పేద ప్రజల కోసం కట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లను ఇతర ప్రాంతాలకు చెందిన వారికి ఎలా కేటాయిస్తారంటూ అభ్యంతరం తెలిపారు. మూసీ నిర్వా సితులతో వాగ్వాదానికి దిగటంతో పోలీసులు అక్కడి నుంచి ప్రజలను పంపించేశారు. హిమాయత్‌నగర్ మండల పరిధిలోని శంకర్‌నగర్, వినాయకవీధి, చాదర్ ఘాట్ ప్రాంతాలకు మూసీ నిర్వాసిత కుటుంబాలకు చంచ ల్‌గూడ పిల్లిగుడిసెల వద్ద అధికారులు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించటంతో బాధితులు అక్కడి రాగానే స్థానికులు అడ్డుకొని ఆందోళనకు దిగటంతో ఉద్రిక్తత చోటు చేసుకొంది.

పేదల కడుపు కొడుతున్న రేవంత్‌రెడ్డి...

సైదాబాద్: మేం ఇక్కడే పుట్టి పెరిగినం..మాకు పెండ్లి అయి పిల్లలు కూడా పుట్టి ఇక్కడే మాతోపాటే ఉంటు న్నారు. కుటుంబంలోని సభ్యులందరికీ ఇండ్లు ఇస్తామని చెప్పి రెవెన్యూ అధికారులు మా స్థలాలను (జాగా) ఆక్ర మించుకొని, డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టించ్రి. మా ఇండ్లను కూల్చివేసి మా స్థలంలోనే డబుల్ బెడ్రూం ఇండ్లను కట్టిన అధికారులు మాకే అన్యాయం చేస్తుండ్రు. మా కుటుంబంలో ఒక్కరికీ మాత్రమే ఇల్లు ఇచ్చి, మా కొడుకులకు ఇవ్వకుండా...ఇదిగో ఇస్తాం...అదిగో ఇస్తా మంటూ కాలం వెళ్లదీసి తీరని అన్యాయం చేసిండ్రు. కిరాయి ఇంటిలో అద్దె కట్టలేక, ఆటోలు నడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా జాగాలో కట్టిన ఇండ్లను...మాకు ఇండ్లు ఇవ్వకుండా సానికేతరులకు ఇండ్లు ఎట్లిస్తరు. ఇండ్ల కోసం ఎన్నో రోజులుగా ఆశలు పెట్టుకొని బతుకుతున్నాం. ఎక్కడి నుంచే వచ్చిన వాళ్లకు ఇక్కడే ఇండ్లు ఇస్తే మేము ఏమి గావాలే...కిరాయి ఇండ్లలో ఉంటూ ఆటోలు నడుపుకుని బతుకుతున్నాం. రేవంత్ రెడ్డి వచ్చినాక తాము చాలా బాధలు పడుతున్నాం. మా ఆశ లపై ప్రభుత్వం నీళ్లు చల్లి, పేదల కడుపులను కొడుతున్నా రంటూ చంచల్ గూడ పిల్లిగుడిసెల డబుల్ బెడ్ రూం ఇండ్లపై ఆశలు పెట్టుకొన్న పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇల్లు వస్తే కష్టాలు పోతాయి..

డబుల్ బెడ్రూం ఇంటి కోసం అప్లైయ్ చేసుకున్నా..అయితే గతంలో వచ్చిన వరదల్లో రిసిప్ట్ పోయింది. అనేక సార్లు అధికారు లకు ఇల్లు కేటాయించాలని అడి గాను. మా వద్ద ఉన్న అనేక మందికి ఇండ్లు వెంటనే కేటాయిం చారు. మమ్మల్ని మాత్రం పట్టించుకోవటంలేదు. మాకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయిస్తే మా కష్టాలు పోతాయి.

-మహ్మద్ రజాక్ ఖురేషీ, చాదర్‌ఘాట్

ఇల్లు లేదు..పింఛన్ రాలేదు..

నా భర్త ఉన్నప్పుడు రెండు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్రూం ఇంటి కోసం అప్లైయ్ చేసుకున్నా. మా భర్త చనిపో యాడు అయినా ఇప్పటి వరకు ఇల్లు, పింఛన్ రాలేదు. మాకు బతకడం చాలా కష్టంగా మారింది. రేవంత్ రెడ్డి పేద ప్రజలపై కక్ష తీసు కుంటున్నారు. కేసీఆర్ సార్ ఉంటే కొంచెం నమ్మకం ఉండేది. పింఛన్ అయిన వచ్చేది.

-జయశ్రీ ,కుర్మగూడ

ఇండ్ల పట్టా అందజేత

మలక్‌పేట, సెప్టెంబర్ 28: మూసీ పరీవాహక ప్రాంతం రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమణల తొలగింపులో భాగంగా బాధితుల తరలింపు కార్యక్రమం చాదర్‌ఘాట్ లోని మూసానగర్, పాత మలక్‌పేట డివిజన్‌లోని శంక ర్‌నగర్‌లో కొనసాగుతుంది. అధికారులతో కూడిన మూడు టీమ్‌లు మార్కింగ్ చేసిన బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయిస్తూ తరలిస్తున్నారు. బాధిత లకు వారి చేతుల ద్వారానే డ్రా తీయించి అందులో వచ్చిన బ్లాక్, ఫ్లోర్, ఫ్లాట్ నంబర్ల ప్రకారం ఇండ్లను కేటా యించి వెంటనే పట్టా సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. మూసానగర్, శంకర్‌నగర్‌లలో మొత్తం 225 మంది బాధితులను గుర్తించగా, శుక్రవారం రాత్రి ఐదు బాధిత కుటుంబాలు స్వచ్ఛందంగా తరలింపునకు అంగీకరించ టంతో వారికి చంచల్‌గూడలోని పిల్లిగుడిసెల డబుల్ బెడ్రూం బ్లాక్‌లో ఫ్లాట్లను కేటాయించి పట్టా సర్టిఫికెట్లను

డబుల్ బెడ్రూం ఇల్లు పట్టాను అందజేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

అందజేసి తరలించారు. అదేవిధంగా శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మూసానగర్, శంకర్‌నగర్ లలో మారేడ్‌పల్లి తహసీల్దార్ భీమయ్యగౌడ్, షేక్‌పేట తహసీల్దార్ అనిత మరో 100 మందికి పట్టా సర్టిపికెట్లను అందజేసి వారిని కూడా పిల్లిగుడిసెల డబుల్ బెడ్రూం లకు తరలించారు. ఈ సర్టిపికెట్ల అందజేత కార్యక్రమా నికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలు హాజరై బాధితులకు వారి చేతులమీదుగా పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. అయితే పట్టా సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు వెంటనే వారి ఇంటి తాళాలు తీసుకొని వాహ నాలు తెప్పించి వెంటనే తరలిస్తున్నారు. అయితే ఇంటి యజమానులకు పట్టా సర్టిఫి కెట్లు అందజేసి వారిని అక్కడినుంచి తరలిం చిన అధికారులు, ఆ ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారిన వెంటనే ఖాళీ చేయాలని ఆదేశిస్తుండటంతో వారు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తు న్నారు. తమకు ఎంతమాత్రం గడువు ఇవ్వకుండా ఇప్ప టికిపుడు వెంటనే ఇండ్లను ఖాళీ చేయాలంటే తాము ఎక్కడికి వెళ్లేదని, అద్దెకు ఇల్లు చూసుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా వెంటనే ఖాళీ చేయాలంటే రోడ్లపై ఎలా ఉంటామని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఇండ్లు కూలిస్తే చావే శరణ్యం

బిక్కు బిక్కుమంటూ మూసీ పరీవాహక ప్రజలు

న్యూమారుతీనగర్ నార్త్ కాలనీలో రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్న ప్రజలు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 28: బుల్డోజర్లు ఏ రాత్రి ఎక్కడి నుంచి వస్తాయో.. ఇండ్లను కూల్చివేస్తారేమోనన్న భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతు న్నారు. నిద్రాహారాలు మాని ఇల్లును కాపా డుకునేందుకు కాపలా కాస్తున్నారు. చావైనా, బతుకైనా ఇక్కడే అంటున్నారు ఉప్పల మండల రెవెన్యూ పరిధి చైతన్యపురి, కొత్త పేట డివిజన్ల పరిధిలోని భవానీనగర్, వినా యక్‌నగర్, ఫణిగిరికాలనీ, సత్యానగర్, న్యూమారుతినగర్ నార్త్ కాలనీలకు చెందిన ప్రజలు. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో మూసీ రివర్ బెడ్ ఏరియాలో సుమారు 225 ఇండ్లు ఉన్నట్లు గుర్తించిన రెవెన్యూ అధికారుల దాదాపు మార్కింగ్‌లు పూర్తి చేశారు. గురు, శుక్రవారాల్లో పోలీసుల బందోబస్తు మధ్య మార్కింగ్‌లు పూర్తి చేసిన అధికారులు తదు పరి చర్యలు ఏ విధంగా ఉంటాయోనన్న ఆందోళనలో ఉన్నారు ప్రజలు. అర్ధరాత్రి వేళల్లో బుల్డోజర్లతో ఇండ్లపైకి వచ్చి కూలుస్తా రేమోనని భయపడుతున్నారు. సీఎం రేవం త్‌రెడ్డి పేద ప్రజలకు కంటి మీద కునుకులే కుండా చేస్తున్నాడని.. లక్షలు వెచ్చించి పక్కా ఇండ్లను కట్టుకుంటే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ భయపెట్టడం ఎంత వరకు సమంజ సమని ప్రశ్నిస్తున్నారు. ఇండ్లను రిజిస్ట్రేషన్లు చేసుకున్నాం.. బ్యాంకుల నుంచి లక్షల మేర లోన్లు తీసుకుని కట్టుకుంటే ఇప్పుడు వచ్చి కూలుస్తామనడం భావ్యం కాదన్నారు. పేద ప్రజల ఇండ్లను కూల్చి రియల్ ఎస్టేట్ దందా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నా డని ప్రజలు ఆరోపించారు. ఇండ్లను కాపాడు కునేందుకు ప్రాణాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని.. బుల్డోజర్లతో తమను తొక్కిం చిన తరువాతే ఇండ్ల వద్దకు వెళ్లాల్సి ఉంటుం దని ప్రభుత్వంలోని పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

మమ్మల్ని చంపి.. ఇంటిని కూల్చండి

ముప్పై ఏండ్ల క్రి తం నగరానికి వచ్చి ఇక్కడ ఉంటున్నాం. ఇండ్లల్లో పని చేయగా వచ్చిన డబ్బులతో ఇల్లు కట్టుకున్నాం. ఒ క పూట తిని, తినక కట్టుకున్న ఇంటిని ఇప్పుడు కూలుస్తామంటే మేము ఎలా బతకాలి. ఇల్లు కూలిస్తే నేను, నా పిల్లలు ఆత్మహత్య చేసుకోవల్సి వస్తుంది. మ మ్మల్ని చంపి మా ఇంటిని కూల్చండి.

-లలిత, సత్యానగర్ కాలనీ

పేదల ఇండ్లు కూల్చడం మార్చా..

మా ఇంటిని కాపా డుకునేందుకు ఎంత కైనా సిద్ధంగా ఉన్నాం. మొదట బుల్డోజర్లు మా మీద ఎక్కిన తరు వాతే మా ఇంటి దగ్గరికి పోవల్సి ఉం టుంది. ప్రభుత్వానికి పేద ప్రజలంటే అంత చులకనగా ఉందా. కాంగ్రెస్ వస్తుంది మార్పు తెస్తుంది అంటే.. పేద ప్రజల ఇండ్లు కూల్చడం మార్చా.

-రాధ, న్యూమారుతీనగర్ నార్త్ కాలనీ

ఇండ్లను భూస్థాపితం చేస్తావా సీఎం రేవంత్‌రెడ్డి అంటూ నిరసన తెలుపుతున్న ప్రజలు

రక్తదానం ప్రాణదానంతో సమానం

మలక్‌పేట, సెప్టెంబర్ 28: రక్తదానం ప్రాణ దానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణ దాతలవ్వాలని దిల్‌సుఖ్‌నగర్ శ్రీసాయి పీజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దిలీ ప్‌రెడ్డి అన్నారు. శనివారం దిల్‌సుఖ్‌నగర్ లోని శ్రీసాయి పీజీ, డిగ్రీ కళాశాలలో ఏర్పా టు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నగరంలో అనేక రక్తనిధి కేంద్రాలు ఉన్నప్పటికీ ఆపదలో ఉన్నవారికి సమయా నికి రక్తం అందని పరిస్థితి నెలకొందన్నారు. రక్తదానాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్య తగా గుర్తించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. రక్తదానం చేస్తే బలహీనులవుతారనే అపోహ ప్రజల్లో ఉందని, కాని అది వాస్తవం కాదన్నారు. రక్త దానంపై స్వచ్ఛంద సంస్థలు, యువత ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్యకరమైన వ్యక్తి ప్రతి రెండు నెలలకోసారి రక్తదానం చేయవ చ్చునని, ఇది వైద్యులు సూచిస్తున్న సలహానే

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ దిలీప్‌రెడ్డి

నని అన్నారు. సామాజిక సేవా కార్యక్ర మాల్లో భాగంగా శ్రీసాయి పీజీ, డిగ్రీ కళాశా లలో ప్రతియేట రక్తదాన శిబిరం నిర్వహించి రక్తనిధి కేంద్రాలకు రక్తాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 120 మంది విద్యార్థులు రక్తదానం చేయగా, సేకరించిన రక్తాన్ని సంజీవని బ్లడ్ బ్యాంక్‌కు అందజేసి నట్లు ఆయన తెలిపారు. అధ్యాపకులు శ్రీని వాసాచార్యులు, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, శోభారాణి, సుష్మ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది

నివాళులర్పిస్తున్న నరసింహ,తదితరులు

ఆర్కేపురం, సెప్టెంబర్ 28 : తన ప్రాణం కన్నా స్వాతంత్ర్యమే ప్రధానమని చెప్పి ఉరి శిక్షను స్వేచ్ఛగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన మహానుభావుడు భగత్‌సింగ్ అని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు భాతరాజు నరసింహ అన్నారు. శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని సరూర్‌నగర్ మండల సీపీఐ కార్యవర్గ సభ్యులు జిల్లా కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా భాతరాజు నరసింహ హాజరై భగత్‌సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ చిన్నప్పుడే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలి పారు. అనేక దేశాల్లో జరిగిన అంశాలను చదివి పోరాటంలోని యువకులు పాల్గొనా లని యువకుల కోసం నౌజవాన్ భారత్ సభను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నేటి తరం యువ కులు భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో రాములుగౌడ్, మదిలేటి, కర్నాచారి, మహబూబ్, నరసమ్మ, యాదమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గం

కందుకూరు, సెప్టెంబర్ 28 : పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన అధ్యక్షుడిగా సత్యనా రాయణరెడ్డి ఎన్నికయ్యారు. మండల పరిధి లోని కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో పీఆర్ టీయూ టీఎస్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవ ర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా దేవేందర్ నాయక్, అసోసియేట్ అధ్యక్షుడిగా గోపాల్, ఉపాధ్యక్షుడిగా ధనంజయ, మహిళా ఉపాధ్య క్షురాలిగా రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా రామానుజమ్మ ,కార్యదర్శిగా నర్సింహులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అందుబా టులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి తెలి పారు. కార్యక్రమంలో రాష్ట్ర పత్రిక సంపాదక సభ్యులు జగన్‌మోహన్ గుప్తా, సుభాశ్ రెడ్డి,గోవర్ధన్, సల్మాన్, పరమేశ్, ధర్మ, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

కందుకూరు, సెప్టెంబర్ 28 : పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్ మెంట్ డీటీ రఘునందన్ తెలిపారు. లబ్ధి దారుల వద్ద కొనుగోలు చేసి ఆటోలో తర లిస్తున్న వ్యక్తితో పాటు ఆటోను అదుపు లోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం కాకుండా డ్రైవింగ్ లైసన్స్‌లను రద్దు చేస్తామని తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

నోటీస్ బోర్డులో పెడుతున్న ఎంపీడీవో సరిత

కందుకూరు, సెప్టెంబర్ 28 : గ్రామ పంచాయతీల ఓటర్ జాబితాను సిద్ధం చేసి నట్లు ఎంపీడీఓ సరిత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు మండల పరిధిలోని 35గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ తుది జాబితాను నోటీస్ బోర్డులో ఉంచినట్లు చెప్పారు. శని వారం ఆమె మాట్లాడుతూ గ్రామ పంచా యతీ ముసాయిదా జాబితాను ఈ నెల 13న ప్రచురితం చేసి, అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వరకు స్వీకరించామని, 1240 అభ్యంతాలు రావ డంతో 26 వరకు అభ్యంతరాలను పరిశీ లించిన అనంతరం మండలంలో 35 గ్రామ పంచాయతీలు 312వార్డులకు గాను 50వేల 759మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించి, తుది జాబితాను విడుదల చేసినట్లు వివరించారు సూపరిండెంట్ సులోచన, సీనియర్ అసిస్టెంట్ పద్మ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఇందిరమ్మ దేవేందర్

కందుకూరు, సెప్టెంబర్ 28 : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని బీఆర్ఎస్ మండలాధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్ అన్నారు. దాసర్లపల్లి తండాలో ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా పని చేసిన నాగేందర్ గుప్తా బదిలీ కావడంతో ఆయనను ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు చిత్తశుద్ధితో పని చేస్తే చిరస్థాయిగా గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థులను తల్లి దండ్రుల తర్వాత సన్మార్గంలో నడిపించేది ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎచ్‌గా వచ్చిన రాములు, పాండు, మధుకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నకిలీ పట్టా సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మన్సూరాబాద్, సెప్టెంబర్ 28: నకిలీ జీపీఏ పట్టాతో తమ భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్న ప్లాట్ల ఓనర్స్‌పై చర్యలు తీసుకోవాలని వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. మన్సూరాబాద్ డివిజన్ సహారాస్టేట్స్ సమీపంలోని ఎస్‌వీ బ్యాంకిట్ హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2004వ సంవత్సరంలో సర్వే నెం. 180, 187లోని 9.26 ఎకరాల భూమిని పట్టాదారులైన 19 మంది నుంచి నేరుగా కొనుగోలు చేశామన్నారు. సదరు భూమికి సంబంధించి 1983లో కొందరు నకిలీ జీపీఏ సృష్టించి పేపర్‌పై లేఅవుట్ చేసి పలువురికి విక్రయించారన్నారు. ఈ విషయంపై ప్లాట్ల ఓనర్స్ తమకు మధ్య కోర్టులో కేసు నడుస్తుందన్నారు. కోర్టు నుంచి ఎలాంటి తీర్పు రాకుండానే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని చెబుతూ ప్లాట్ల ఓనర్స్ సదరు స్థలంలో నిర్మాణాలు చేపట్టారని తెలిపారు.నకిలీ జీపీఏను సృష్టించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

ఆర్కేపురం, సెప్టెంబర్ 28 : ప్రస్తుతం సమాజంలో విద్యార్థులు, మహిళలపై జరుగుతున్న నేరాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఆధ్వ ర్యంలో బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు అవ గాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మూఢ నమ్మకాలు, సైబర్ క్రైమ్ నేరాలు, చైల్డ్ మ్యారేజ్, మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సైదాబాద్, సెప్టెంబర్ 28 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని డీఎస్ నగర్‌లో శనివారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ జంగం శ్వేత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీలో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, పనులను సకాలంలో పూర్తయ్యే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ అన్సారి, బస్తీవాసులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

అగ్గియ్య

మలక్‌పేట, సెప్టెం బర్ 28: మనవళ్లను పాఠశాలలో దింపి రావ టానికి వెళ్లిన వ్యక్తి అదృ శ్యమయ్యాడు. ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం తూర్పు గోదావరి జిల్లా గొల్లప్రోలు మండలానికి చెందిన చిత్తారపు నాగబాబు మలక్‌పేట సలీం నగర్‌లో నివాసముంటున్నాడు. ఈ నెల 26న తన తండ్రి చిత్తారపు అగ్గియ్య ఉదయం ఎనిమి దిన్నర గంటలకు తన పిల్లలను స్వామి వివేకా నంద పాఠశాలలో దింపివస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాలేడు. పోలీసులు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

చంపాపేట, సెప్టెంబర్ 28: ఆరోగ్య పరిరక్షణ గుండె జబ్బుల నివారణ కోసం ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయా లని డాక్టర్లు రాజీవ్ గార్గ్, ముఖేశ్ రాహుల్ అన్నారు. శని వారం ప్రపంచ హార్ట్ దినోత్సవం సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధి బైరమల్‌గూడలోని ఆవేర్ గ్లెనీ గల్ఫ్ గ్లోబల్ హాస్పిటల్‌లో గుండె వ్యాధులపై అవగాహన ప్రదస్సు నిర్వ హించారు. డాక్టర్లు మల్లీంద్రస్వామి, రాజేందర్, సతీశ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమిత్తులైన చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా నియమితులైన భాస్కరచారిని శనివారం మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరిస్తున్న బేర బాలకిషన్, బబ్బురి ఆనంద్‌గౌడ్, సమ్‌రెడ్డి భుజంగరెడ్డి తదితరులు ఉన్నారు. -ఆర్కేపురం, సెప్టెంబర్ 28)

ఉల్లాసంగా..ఉత్సాహంగా

సైదాబాద్, సెప్టెంబర్ 28 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధి లోని వినయ్‌నగర్ కాలనీలోని సాన్వి కాలేజ్ ప్రేషర్స్ డే, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థులు ఉత్సాహంగా జరు పుకున్నారు. శనివారం చంపాపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఓయూ డైరెక్టర్ శ్రీనగేశ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 28: కాలనీల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనుల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్లక్ష్యం వహించవద్దని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి సూచించారు. మన్సూరా బాద్ డివిజన్ పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ఆయన హాజరై జీహెచ్ఎంసీ సమకూర్చిన చెత్త సేకరణ రిక్షాలు, వీల్ బ్యారెల్స్‌ను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఇంట్లోని తడి, పొడి చెత్తను ఇంటి ముందుకు వచ్చే ఆటోరిక్షాలకు అందజేసి పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు పాటుపడాలన్నారు. ఇష్టానుసారంగా ఎవరైనా చెత్తా, చెదారాన్ని రోడ్లపై వేస్తే జరిమానాలు వి